## క్లుప్తంగా

### ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



జాజిరెడ్డిగూడెంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మత్స్యకారులు

అర్వపల్లి: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్‌లో గురువారం నుంచి శనివారం వరకు మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలని జాజిరెడ్డిగూడెం మత్స్య పారిశ్రామిక సహకారం సంఘం నాయకులు కోరారు. ఈమేరకు బుధవారం జాజిరెడ్డిగూడెంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం చైర్మన్ మామిడి విజయ్‌కుమార్, గీస సత్తయ్య, పవన్, వినయ్, నవీన్, మనోజ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### పుస్తెమట్టెలు అందజేత



పుస్తెమట్టెలను అందిస్తున్న దయాకర్‌గుప్త

భానుపురి (సూర్యాపేట): ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకోవడమే లక్ష్యంగా సదాచార్ ట్రస్టు పనిచేస్తుందని ట్రస్టు కన్వీనర్ ఈగ దయాకర్ గుప్తా తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో గల సదా ట్రస్ట్ సేవా మందిరంలో ఆర్థికంగా వెనుకబడిన కూరగాయల వ్యాపారం చేస్తున్న బత్తుల వరలక్ష్మి కూతురు బత్తుల పావని వివాహ నిమిత్తం దాతలు మిర్యాల శివకుమార్, కవితల ఆర్థిక సహకారంతో మంగళసూత్రం, మెట్టెలు అందజేశారు. ట్రస్టు అధ్యక్షుడు సాయి ఈశ్వర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో దాతల సహకారంతో ఇప్పటివరకు 82 మంది వివాహం చేసుకుంటున్న వధువులకు పుస్తెలు, మెట్టెలు అందజేశామని తెలిపారు. ఒక్క సూర్యాపేట జిల్లాలోనే 49 మంది వధువులకు పుస్తెమట్టెలతో పాటు నూతన వస్త్రాలు అందజేసినట్లు చెప్పారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వారు పెళ్లి పత్రిక, తెల్ల రేషన్‌కార్డు, ఆధార్ కార్డుతో కార్యాలయంలో సంప్రదిస్తే పుస్తెలు, మెట్టెలు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సదా చార్ ట్రస్టు సభ్యులు ఈగ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### పద్మశాలీ సంఘం పటిష్టతకు కృషి చేయాలి



సభ్యత్వాలు అందజేస్తున్న వెంకన్న

తిరుమలగిరి (తుంగతుర్తి): పద్మశాలీ సంఘం పటిష్టతకు కృషి చేయాలని ఆ సంఘం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు పొన్నం వెంకన్న కోరారు. బుధవారం తిరుమలగిరిలో నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయనను సన్మానించారు. అనంతరం సభ్యత్వాలను అందజేశారు. కార్యక్రమంలో మాలిపురం పద్మశాలీ సంఘం అధ్యక్షుడు వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఉమేష్, సోమయ్య, మల్లయ్య, రాములు, బ్రహ్మం, శేషగిరి, కృష్ణమూర్తి, వెంకన్న, రవి, రాజు, ఉపేందర్ పాల్గొన్నారు.

### ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలి

తిరుమలగిరి (తుంగతుర్తి): ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ఉండాలని మామిడాల గ్రామ సర్పంచ్ బెడిదె కరుణాకర్, ఖోట్యానాయక్ తండా సర్పంచ్ దరావత్ హైమావతి అన్నారు. బుధవారం నాబార్డు సహకారంతో సైన్, మార్పు సంస్థల ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మార్పు సొసైటీ అధ్యక్షుడు పోరెళ్ల విప్లవ్‌కుమార్, సైన్ ఫౌండేషన్ చైర్మన్ మధు పాల్గొన్నారు.

### ఉమ్మడి జిల్లా మహాసభను విజయవంతం చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

నూతనకల్: ఎస్సీ వర్గీకరణ సాధనకు ఈ నెల 11న వలిగొండలో నిర్వహించే ఉమ్మడి జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాల్వాయి పరుశ రాములు కోరారు. బుధవారం నూతనకల్ మండల కేంద్రంలో మహాసభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధనను జనాభా దమాషా ప్రకారం నిర్వహించాలని కోరారు. ఏబీసీడీ వర్గీకరణను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దేశపంగు రాజేష్, బత్తుల అన్వేష్, మరికంటి మనోజ్, శ్రీను, లక్ష్మి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ● గోదారమ్మకు పూజలు



బీబీగూడెం వద్ద కాళేశ్వరం జలాలకు పూజలు చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి



మంత్రి జగదీష్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ప్రజలు



కాళేశ్వరం జలాలకు పూజలు చేస్తున్న మహిళలు



బతుకమ్మతో మహిళలు









ఎస్పీ రాజేంద్రప్రసాద్, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, నీటి పారుదల శాఖ అధికారి, ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్యయాదవ్‌కు లక్ష జనహారతి మెమొంటో అందజేస్తున్న వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ సభ్యులు, చిత్రంలో మంత్రి జగదీష్‌రెడ్డి, కలెక్టర్ వెంకట్రావు



తిమ్మాపురంలో ఎమ్మెల్యే కిశోర్‌కు మెమొంటో అందజేస్తున్న వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు



71 డీబీఎం కాలువ వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# బీడు భూములకు సాగు యోగ్యం

● కలెక్టర్ వెంకట్రావు

పెన్‌పహాడ్: గోదావరి జలాలతో బీడు భూములు సస్యశ్యామలమయ్యాయని కలెక్టర్ వెంకట్రావు అన్నారు. లక్ష జనహారతి కార్యక్రమంలో భాగంగా బుధవారం పెన్‌పహాడ్ మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాలువ వద్ద ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్యలతో కలిసి కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, మండల వ్యవసాయ అధికారి కృష్ణసందీప్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

అర్వపల్లి: మండలంలోని కాసర్లపహాడ్, తిమ్మాపురం గ్రామాల్లో బుధవారం లక్ష జనహారతి నిర్వహించారు. ఈసందర్భంగా కాళేశ్వరం జలాలకు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, వైస్ ఎంపీపీ మారిపెద్ది భవాని, పీఏసీఎస్ చైర్మన్‌లు కుంట్ల సురేందర్‌రెడ్డి, మంగమ్మ, మండల కోఆర్డినేటర్ పందిరి ఎర్రనర్సయ్య, మార్కెట్ డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా పర్సాయపల్లి నుంచి తిమ్మాపురం వరకు 17కి.మీ పొడవున ఉన్న ఎస్సారెస్పీ 71డీబీఎం కాలువ వెంట నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పాల్గొన్నారు. సాగునీటి దినోత్సవం సందర్భంగా సుమారు 14వేల మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. సర్పంచ్‌లు సునిత, శేఖర్, సుజాత, పీరమ్మ, జ్యోతిరాణి, కరుణాకర్, ఉగ్గం ఉపేంద్ర, వెంకటమ్మ, బుచ్చయ్య, పద్మ, సురేష్, స్వాతి, మాణిక్యం, నర్సయ్య, ఎంపీటీసీలు పద్మ, గీత, బిక్కునాయక్, భద్రమ్మ పాల్గొన్నారు.



గాజులమల్కాపురంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న కలెక్టర్ వెంకట్రావు, ప్రజాప్రతినిధులు

కాగా.. లక్ష జనహారతి కార్యక్రమానికి వండర్ వరల్డ్ ఆఫ్ బుక్ రికార్డ్స్‌లో చోటు దక్కింది. ఈ కార్యక్రమ నిర్వాహకుల్లో ఒకరైన ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు తిమ్మాపురంలో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ఐడబ్ల్యూఎస్ఆర్ ఇండియా చీఫ్ డాక్టర్ నరేందర్‌గౌడ్, తెలంగాణ కోఆర్డినేటర్ గంగాధర్ మెడల్, మెమొంటో, ప్రశంసాపత్రం అందజేశారు.

నాగారం: కాళేశ్వరం జలాలతో బీడుభూములు సస్యశ్యామలంగా మారాయని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సాగునీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నాగారం మండల పరిధిలోని ప్రగతినగర్, ఈటూరు, వర్ధమానుకోట, డి.కొత్తపల్లి గ్రామాల్లోని ఎస్సారెస్పీ 71 డీబీఎం కాలువ వద్ద జలాలకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ కిరణ్‌కుమార్, ఎంపీపీ కూరం మణివెంకన్న, వైస్ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మినేని స్రవంతిసతీష్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్య, తహసీల్దార్ హరిశ్చంద్ర ప్రసాద్, ఎంపీడీఓ శోభారాణి, ఎస్సారెస్పీ డీఈఈ పిచ్చయ్య, ఏఈఈ చందన, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్ (సూర్యాపేట): కోటినాయక్ తండా ఎస్సారెస్పీ 71 డీబీఎం వద్ద బుధవారం లక్ష జనహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి జలాలకు హారతులు పట్టారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్ పాల్గొన్నారు.



ఈటూరు వద్ద గోదావరి జలాలకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



ఆత్మకూర్ : కోటినాయక్ తండా వద్ద కాళేశ్వరం జలాలకు పూలు చల్లుతున్న ప్రజలు



అర్వపల్లి: కోలాటంలో పాల్గొన్న ఎంపీపీ రేణుక, సర్పంచ్ ఉపేంద్ర



నాగారం: ప్రగతినగర్‌లో లక్ష జనహారతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు

## రాష్ట్ర అభివృద్ధి దేశానికే తలమానికం

● మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



ఆరెకటిక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

భానుపురి (సూర్యాపేట) : సీఎం కేసీఆర్ పాలనలో జరుగుతున్న రాష్ట్ర అభివృద్ధి దేశానికే తలమానికంగా నిలుస్తోందని మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 21వ వార్డులో రూ.25 లక్షలతో నిర్మిస్తున్న ఆరెకటిక భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసిన మాట్లాడారు. అన్నివర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. గత పాలకుల పాలనలో కులవృత్తులు నిరాదరణకు గురయ్యాయని, ప్రస్తుతం సీఎం కేసీఆర్ కులవృత్తులను, వృత్తిదారులకు ప్రోత్సహిస్తూ రూ.లక్ష రుణాలు అందజేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, నాయకులు రహీం, ఆరెకటిక సంఘం నాయకులు పండరినాథ్, కామేకర్ శంకర్లాల్, నాగయ్య, పజన్లాల్, రవీందర్, ఈశ్వరీ, బాలాజీ, మహేష్, గణేష్, రాజేష్, నరేష్, సాయికుమార్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్రంలో సాగులోకి బీడు భూములు

● ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

కోదాడరూరల్ : స్వరాష్ట్రంలో బీడు భూములను సాగులోకి తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సాగు నీటి దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయానికి కావాల్సిన సాగునీటిలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం, మిషన్ కాకతీయ వంటి పనులతో లక్షల ఎకరాల భూములకు సాగు నీరందించడంతో రాష్ట్రం సశ్యశ్యామలంగా మారిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీలు చింత కవితారాధారెడ్డి, యాతాకుల జ్యోతిమధుబాబు, చందూరు వెంకటేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ, ఎస్ఈఈ నరసింహారావు, ఈఈ సత్యనారాయణ, డీఈలు, ఏఈలు ఉన్నారు.

## వేంకటేశ్వర ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సభ్యులు

పెన్‌పహాడ్: మండల పరిధిలోని అనంతారం గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి నిర్వహణ కమిటీ సభ్యులు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో భక్తిభావాన్ని పెంపొందించుకోవడానికి దాతల సహకారంతో ఆలయ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, స్థల దాత తడకమళ్ల మురళీధర్‌రావు, ఎంపీటీసీ మామిడి రేవతి, సామ బుచ్చిరెడ్డి, బచ్చుపల్లి నాగేశ్వర్‌రావు, చిట్టెపు నారాయణరెడ్డి, మామిడి అంజయ్య, పరందాములు, దంతాల వెంకన్న, మల్గిరెడ్డి సంజీవరెడ్డి, సామ సత్తిరెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 13,865 మందికి కంటి పరీక్షలు

● జాజిరెడ్డిగూడెం మండలంలో పూర్తయిన కంటి వెలుగు
● 3,556 మందికి రీడింగ్, ప్రత్యేక అద్దాలు అందజేత
● సమస్యలున్న వారికి మందుల పంపిణీ
● 259 మందికి ఆపరేషన్లకు రెఫర్ చేసిన వైద్యులు



జాజిరెడ్డిగూడెంలో కంటి పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి డాక్టర్ మణిరత్నం (ఫైల్)

అర్వపల్లి: నేత్ర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం జాజిరెడ్డిగూడెం మండలంలో పూర్తయింది. 17 గ్రామ పంచాయతీలకు గాను 15 పంచాయతీల్లో అర్వపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో, మిగిలిన బొల్లంపల్లి, పర్సాయపల్లి పంచాయతీల పరిధిలో నాగారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం మూడు బృందాలుగా వైద్యసిబ్బంది అన్ని గ్రామాల్లో 13,865 మందికి కంటి పరీక్షలు చేశారు. వీరిలో 1,889మందికి రీడింగ్ అద్దాలు పంపిణీ చేశారు. అలాగే 1,667మందికి విడతల వారీగా ప్రభుత్వం సరఫరా చేసిన ప్రత్యేక అద్దాలను అందజేశారు. అదే విధంగా 259మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించిన వైద్యులు జిల్లా కేంద్రం ఆస్పత్రికి రెఫర్ చేశారు. ఈసారి గతంలో కన్న నాణ్యమైన అద్దాలను అందించారు. అలాగే కంటి సమస్యలున్న వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేయడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### కంటి వెలుగు కార్యక్రమం బాగుంది



ప్రభుత్వం కంటి సమస్యలున్న వారికోసం ప్రత్యేకంగా నిర్వహించిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ఎంతో బాగుంది. గతంలోకన్నా ఈసారి మెరుగైన అద్దాలు అందజేశారు. కంటి వెలుగుతో ఎందరికో కంటి చూపు వచ్చినట్లైంది. ప్రైవేట్ ఆస్పత్రుల్లో కంటి పరీక్షలు చేయించుకుని అద్దాలు తీసుకోవాలంటే వేల రూపాయలు ఖర్చు అయ్యేవి. కంటి వెలుగు ద్వారా ఉచితంగా ఇవ్వడం ఆనందంగా ఉంది.

– బందెల వెంకన్న, సీతారాంపురం

### 3,556 మందికి అద్దాలు అందించాం



జాజిరెడ్డిగూడెం మండలంలో రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జనవరి 19న ప్రారంభించాం. మండల వ్యాప్తంగా 3 బృందాలు అన్ని గ్రామాల్లో కంటి సమస్యలున్న వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు, మందులు ఇచ్చాం. మండల వ్యాప్తంగా 13,865మందికి కంటి పరీక్షలు చేసి అవసరమైనవారికి రీడింగ్, ప్రత్యేక అద్దాలను పంపిణీ చేశాం.

– డాక్టర్ చినపాక మణిరత్నం, కంటివెలుగు మండల వైద్యాధికారి

## ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి



నాగారం: వర్ధమానుకోటలో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



ఆత్మకూర్‌లో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు



తుంగతుర్తిలో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

మద్దిరాల : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు మల్లు కపోత్తంరెడ్డి అన్నారు. బుధవారం మద్దిరాల మండల పరిధిలోని మామిండ్లమడవ, చిన్ననెమిల గ్రామంలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో పాల్గొని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మల్లు కళింగారెడ్డి, ప్రధానోపాధ్యాయులు శివయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గుణాత్మక విద్య**

తిరుమలగిరి (తుంగతుర్తి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గుణాత్మక విద్య అందుతుందని మండల విద్యాధికారి శాంతయ్య అన్నారు. బడి బాట కార్యక్రమంలో బుధవారం తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు హేమ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ రాములు నాయక్ అన్నారు. బుధవారం నూతనకల్ మండల పరిధిలోని అల్లునూరు ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య, పల్లా సుదర్శన్ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి: ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కోమటిపల్లి, సూర్యనాయక్‌తండా, వీర్యానాయక్‌తండా, గన్నెనాయక్‌తండాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొంత మంది పిల్లలను 6వ తరగతిలో చేర్పించారు. అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్ ఆధ్వర్యంలో స్థానికంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచారు. కార్యక్రమాల్లో అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం జెల్లా ప్రసాద్, తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు స్నేహలత, వి.కృష్ణయ్య, మాధవి, రెహనాబేగం, సునంద, అర్వపల్లి పీఎస్ ఎస్ఎంసీ చైర్మన్ కట్టెల మల్లేష్, జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్వపల్లి: ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం అర్వపల్లిలో జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఇక్కడి జెడ్పీహెచ్ఎస్‌లో ప్రతిఏటా 10వతరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జెల్లా ప్రసాద్, జెడ్పీహెచ్ఎస్, పీఎస్ ఎస్ఎంసీ చైర్మన్లు అరిగె నాగరాజు, కట్టెల మల్లేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట): మండల కేంద్రంలోని ఆత్మకూర్‌లో బుధవారం బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్‌రెడ్డి, జ్యోతుల చంద్రశేఖర్, రవికుమార్, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

నాగారం: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఎస్ఎంసీ చైర్మన్ ఈదుల రమేష్‌చంద్ర అన్నారు. బుధవారం నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట జెడ్పీహెచ్ఎస్ ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు. కార్యక్రమంలో బాలగాని వెంకటనారాయణ, ఎస్.శంకర్, ప్రవీణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం బడిబాట నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొండగడ్డుల యాకయ్య, ఉపాధ్యాయులు హరికృష్ణ, సహదేవ్, రాజయ్య, సరిత, కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న ప్రజాప్రతినిధులు

తుంగతుర్తి: తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష హారతి కార్యక్రమానికి వచ్చిన వారికి మాత్రమే ఉపాధి హామీ పనిలో హాజరు వేస్తామని బెదిరించి కూలీలను తరలించారన్నారు. ప్రభుత్వ అధికారులను బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలుగా ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు గాజుల మహేందర్, కత్తుల నరేష్, నాగరాజు, మధు, లక్ష్మణ్, శ్రీకాంత్, నవీన్ తదితరులున్నారు.